

# విలాసాల పొదరిల్లు... రాజపుష్ప భవనాలు

లగ్జరీ ప్రాజెక్టులకు చిరునామాగా రాజపుష్ప నిర్మాణ సంస్థ

ప్రీమియం ప్రాజెక్టులే లక్ష్యంగా ఐటీ కారిడార్‌లో నిర్మాణాలు

లగ్జరీ జీవనశైలికి అనుగుణంగా ప్రాజెక్టులు


3 లో


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక


epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 04.05.2025 | 24 క్యారెట్లు 90,215.00 | కిలో వెండి 1,07,665.00 | 39 °C | సంపుటి:3 | సంచిక:183

www.vishalabharati.com


పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను ఆర్థికంగా దెబ్బకొచ్చే చర్యలను భారత్ మరింత ముమ్మరం చేసింది. ఇప్పటికే అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో గట్టి షాకిచ్చింది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొంది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.

# పాకిస్థాన్ దిగుమతులపై నిషేధం



- కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల
- నిషేధం తక్షణమే అమల్లోకి
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత వరుసగా భారత్ చర్యలు
- ఇప్పటికే అన్ని రకాల దౌత్య సంబంధాలు తెగతెంపులు
- దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యానిర్ణయం
- పుల్వామా దాడి తర్వాతే అటారీ-వాఘా సరిహద్దుబంద్
- దేశ మెయిల్స్, పార్శిళ్లపై కూడా నిషేధం
- పాకిస్థాన్‌ను ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు భారత్ కు ముమ్మరం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

'పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతి ఉండదు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం' అని కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటనలో ప్రకటించింది. అయితే భారత్‌పాక్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీవాఘా సరిహద్దు. ఇప్పటికే దానిని భారత్ మూసివేసింది. 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి పాక్ నుంచి చాలావరకు దిగుమతులు తగ్గించుకుంది. పాక్ ఉత్పత్తులపై 200శాతం సుంకాన్ని భారత్ విధిస్తోంది. ఇక అప్పటి నుంచి కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దిగుమతి చేసుకుంటోంది. 202425 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి పాక్‌కు 447.65 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అయ్యాయి. కానీ పాక్ నుంచి

..మిగతా 2 లో

## ప్రధాని మోదీతో సీఎం ఒమర్ అబ్దుల్లా భేటీ

- పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలి భేటీ
- ఉగ్ర దాడి తర్వాత తలెత్తిన పరిస్థితిపై ఇద్దరు నేతలతో చర్చ
- పహల్గాం దాడి తర్వాత, జమ్మూ కాశ్మీర్‌లో గట్టి భద్రతా

2 లో

## బాంబు ఇస్తే, పాకిస్థానన్‌పై పోరాటానికి సిద్ధంగా ఉన్నా

- పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నా.
- ఇది హేయమైన చర్య.
- దాడి వెనుక ఉన్న వారికి కఠినంగా శిక్షించాలి
- కర్ణాటక మంత్రి బీజెడ్ జమీర్ అహ్మద్ఖాన్
- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యలు



2 లో

## పాకిస్థాన్ షిప్‌లు భారతలోకి ప్రవేశించడాన్ని నిషేధించింది

- ఆ దేశ జెండా కలిగిన ఓడలు మనదేశ పోర్టులోకి రావొద్దు
- ఉగ్రదాడిలో 26 మంది ప్రజలు హతం

2 లో

## జవాన్‌కు పాకిస్థాన్ మహిళతో పెళ్లి

- ఆ జవాన్ ప్రవర్తన జాతీయ భద్రతకు హాని
- అతడ్ని ఉద్యోగం నుంచి తొలగింపు



2 లో

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

- ఆదర్శ బస్తీలో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ
- కుటీర్ బస్తీలో లబ్ధిదారుడి ఇంట్లో భోజనం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం హిమాయత్ నగర్‌లోని ఆదర్శబస్తీలో ఉన్న 602 రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దానం నాగేందర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ విజయారెడ్డి తో పాటు అధికారుల తో కలిసి మంత్రి పొన్నం

..మిగతా 2 లో



## మణిపూర్‌లో హింస మొదలై రెండేళ్లు

- ఇంఫాల్ లోయలో బంద్
- విద్యా, వ్యాపార సంస్థలను మూసివేశారు
- జాతుల సంఘర్షణకు ఏకైక పరిష్కారం
- ప్రత్యేక పరిపాలనని తెగలు డిమాండ్
- రెండేళ్ల హింసాకాండలో 250 మంది మృతి
- సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు.



..మిగతా 2 లో



## రాష్ట్రానికి ఉపాధి హామీ పనిదినాలు తగ్గడం శోచనీయం

- నాలుగు నెలలుగా వారి వేతనాలు పెండింగ్‌లోనే
- సీఎం రేవంత్ రెడ్డి దిల్లీకి 42 సార్లు వెళ్లి వచ్చినా నో యూస్
- ఇంకో వైపు కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనం వహించారు
- తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రానికి ఉపాధి హామీ పనిదినాలు తగ్గడం శోచనీయమని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఉపాధిహామీ పనిదినాలను రూ. 12 కోట్ల నుంచి ఆరున్నర కోట్లకు తగ్గించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీకి 42 సార్లు వెళ్లి వచ్చినా ఉపాధిహామీ పనిదినాలు

..మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు తడక

- ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయింది
- ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీల్లో ఫెయిల్ అయింది
- ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ పనిచేస్తుంది
- జనగణనతో పాటు కులగణన మోదీకి ఒక గొప్ప సంకల్పం
- బీజేపీ ఎంపీ డీకే అరుణ



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా

..మిగతా 2 లో

# పంటలను కొంటారా? కొనరా?

- రైతులు నెల రోజులుగా కళ్లు కాయలుకాసేలా ఎదురు చూపులు
- ఈ ఇందిరమ్మ రాజ్యానికి ఇసుమంత కనికరం లేదా
- ఏ రైతును కదిపినా కన్నీటి కథలే వినిపిస్తున్నాయి
- ధాన్యం కొనేందుకు అనేక కొర్రీలు
- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

*రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పండించిన పంటలను కొంటారో? కొనరో? సూటిగా చెప్పాలని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ పంటను అమ్మడానికి రైతులు నెల రోజులుగా కళ్లు కాయలుకాసేలా ఎదురు చూస్తున్నా ఈ ఇందిరమ్మ రాజ్యానికి ఇసుమంత కనికరం కూడా లేదని ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు.*



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రోడ్లపై ఎక్కడ చూసినా ధాన్యం రాసులే కనిపిస్తున్నాయని, ఏ రైతును కదిపినా కన్నీటి కథలే వినిపిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం రోడ్లపై, కల్లాల్లో మందుతున్న ఎండలకు ఎండుతూ

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
04.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## పాకిస్థాన్ దిగుమతులపై నిషేధం

తరువాయి భాగం:కేవలం 0.42 మిలియన్ డాలర్ల ఉత్పత్తులను మాత్రమే భారత్కు దిగుమతి అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్ జరుపుతున్న వాణిజ్యంలో ఇది కేవలం 0.1శాతం మాత్రమే.అయితే పాక్లోని కొన్ని పరిశ్రమలు భారత్కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి భారత్ దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించగా పాక్లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది.పాక్కు మెయిల్, పార్శిళ్ల సేవలు బంద్ దిగుమతులు, దిగుమతులపై ఆంక్షలు విధించిన గంటల్లో భారత్ ఆ దేశ మెయిల్స్, పార్శిళ్లపై కూడా నిషేధం విధించింది. పొరుగు దేశానికి మెయిల్, పార్శిళ్ల సేవలను భారత్ నిలిపివేసింది. వాయు, రోడ్డు మార్గాల ద్వారా జరిగే మెయిల్, పార్శిళ్ల సేవలను నిలిపివేసినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర కమ్యూనికేషన్ పరిధిలోని తపాలా శాఖ ఈ ఉత్తర్వులను జారీ చేసింది.



# పాకిస్థాన్ షిప్‌లు భారతలోకి ప్రవేశించడాన్ని నిషేధించింది

- ఆ దేశ జెండా కలిగిన ఓడలు మనదేశ పోర్టులోకి రావొద్దు
- ఉగ్రదాడిలో 26 మంది ప్రజలు హతం

**విశాలభారత్, స్టేట్ బ్యూరో:**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ కఠిన వైఖరి అవలంబిస్తున్నది. ఇందులో భాగాంగా ఆ దేశంపై పలు ఆంక్షలు విధించింది. తాజాగా పాకిస్థాన్ షిప్‌లు భారత జలాలతోపాటు పోర్టుల్లోకి ప్రవేశించడాన్ని నిషేధించింది. పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ శనివారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'పాకిస్థాన్ జెండా కలిగిన ఓడలు భారతదేశంలోని ఏ పోర్టులోకి ప్రవేశించడానికి అనుమతించబోం. అలాగే భారతీయ షిప్‌లు పాకిస్థాన్‌లోని ఏ పోర్టును సందర్శించకూడదు' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది. కాగా, జాతీయ భద్రతా సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓడ రేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 'భారతీయ ఆస్తుల భద్రత, సరుకు రవాణా, అనుసంధాన మౌలిక సదుపాయాల ప్రయోజనాల కోసం, భారత షిప్పింగ్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ చర్య తీసుకున్నాం' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది. అయితే పాకిస్థాన్ నుంచి అన్ని దిగుమతులను నిషేధించిన తర్వాత ఆ దేశ కార్గో నౌకలను కూడా భారత్ నిషేధించింది.

# జవాన్‌కు పాకిస్థాన్ మహిళతో పెళ్లి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్‌కు పాకిస్థాన్ మహిళతో పెళ్లి జరిగింది. అయితే ఈ విషయాన్ని దాచినందుకు అతడ్ని ఉద్యోగం నుంచి తొలగించారు ) ఆ జవాన్ ప్రవర్తన జాతీయ భద్రతకు హానికరమని సీఆర్పీఎఫ్ ఆరోపించింది. శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. సీఆర్పీఎఫ్ 41వ బెటాలియన్‌కు చెందిన జవాన్ మునీర్ అహ్మద్‌కు రెండున్నర నెలల కిందట పాకిస్థాన్ మహిళ మినాల్ ఖాన్‌తో ఆన్‌లైన్‌లో పెళ్లి జరిగింది. ఆ తర్వాత ఆమె విజిటింగ్ వీసాపై భారత్‌కు వచ్చింది. దీర్ఘకాలిక వీసా కోసం దరఖాస్తు చేసింది. సీఆర్పీఎఫ్ జవాన్ అయిన భర్త మునీర్ అహ్మద్‌తో కలిసి జమ్మూలో ఆమె నివసిస్తున్నది. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ జాతీయుల వీసాలను భారత్ రద్దు చేసింది. దీంతో వీసా గడువు ముగిసిన పాక్ మహిళ మినాల్ ఖాన్‌ను దేశం నుంచి వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆమె జమ్ముకశ్మీర్ హైకోర్టును ఆశ్రయించింది. అధికారులు పంపడంతో పాక్ తిరిగి వెళ్లేందుకు భర్తతో కలిసి జమ్మూ నుంచి పంజాబ్‌లోని అట్టారి సరిహద్దుకు చేరుకున్నది. మరోవైపు పాక్ మహిళ మినాల్ ఖాన్‌కు చివరి నిమిషంలో దేశ బహిష్కరణ నుంచి జమ్ముకశ్మీర్ హైకోర్టు ఊరట ఇచ్చింది. ఆమెను అట్టారి నుంచి జమ్మూకు పంపాలని ఏప్రిల్ 30న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సీఆర్పీఎఫ్ జవాన్ మునీర్ అహ్మద్‌కు పాక్ మహిళ మినాల్ ఖాన్‌తో పెళ్లి జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. అయితే ఈ వివాహాన్ని దాచినందుకు అతడ్ని ఉద్యోగం నుంచి సీఆర్పీఎఫ్ తొలగించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు తడక

**తరువాయి భాగం**

సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమిటెషన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

# రాష్ట్రానికి ఉపాధి హామీ పనిదినాలు తగ్గడం శోచనీయం

**తరువాయి భాగం**

సగానికి తగ్గాయని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారు కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు, తోడ్పాటు విషయంలో ఢిల్లీ పర్యటనల వల్ల ప్రయోజనం ఏంటో అర్థం అవుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పనిదినాలు తగ్గినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారని ఆక్షేపించారు. ఉపాధిహామీ కూలీలకు వేతనాలు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. వెంటనే కేంద్రం రాష్ట్రానికి ఉపాధి హామీ పనిదినాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు బకాయిలు చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

రైతుబీమా పథకాన్ని నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ వేదికలో పోస్ట్ చేశారు. ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ. 775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలలుగా రైతుబీమా ప్రీమియం చెల్లించకపోవడం శోచనీయం మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి రైతు కుటుంబాలకు శాపంగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాలతో గడిచిన మూడు నెలల్లో సుమారు వందకు పైగా రైతులు చనిపోయారని, ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆయా కుటుంబాలకు రైతు బీమా సాయం అందకుండా పోయిందని ఆరోపించారు. అసలు రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతుందా? సూటిగా ప్రశ్నించారు. రైతు కుటుంబాలకు ప్రభుత్వమే రూ. 5లక్షల బీమా చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రీమియం నగదు తక్షణమే చెల్లించాలి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రధాని మోదీతో సీఎం ఒమర్ అబ్దుల్లా భేటీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తొలిసారిగా, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారం (ఏప్రిల్ 03) ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ప్రధానమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశం దాదాపు అరగంట పాటు కొనసాగింది. ఉగ్ర దాడి తర్వాత తలెత్తిన పరిస్థితిపై ఇద్దరు నాయకుల మధ్య చర్చించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం, దాని ప్రభావం గురించి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా.. ప్రధాని మోదీతో చర్చించారు. ఇది జమ్మూ కాశ్మీర్‌పై అత్యధిక ప్రభావాన్ని చూపుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పహల్గామ్ దాడుల తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితి, పర్యాటకుల రాకపోకలు, పర్యాటక పరిశ్రమకు స్థిరీకరణ కోసం జరుగుతున్న ప్రయత్నాలను జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి వివరించారు. ఉగ్రవాదంపై యుద్ధానికి పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలు, మౌలిక సదుపాయాలపై జరిగే దాడులకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి మద్దతు పునరుద్ఘాటించారు.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి వివరణాత్మక సమాచారాన్ని అందించినట్లు సమాచారం. ఇందులో OGWల అరెస్టు, దాడులు, స్థానిక సంఘాలతో చర్చలు ఉన్నాయి. లోయలో భద్రత, రాజకీయ స్థిరత్వం గురించి మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్న సమయంలో ఈ సమావేశం జరిగింది. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి నరేంద్ మోదీల సమావేశం ప్రతీకాత్మకంగా ముఖ్యమైనది మాత్రమే కాదు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారం, సమన్వయాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడం, పర్యాటకాన్ని సురక్షితంగా మార్చడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం వంటి అంశాలపై ఒమర్ అబ్దుల్లా ప్రధానమంత్రితో చర్చించినట్లు తెలుస్తోంది. అయితే, ప్రధానమంత్రితో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై ముఖ్యమంత్రి ఇంకా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. సమావేశం గురించిన సమాచారం మాత్రమే అధికారికంగా ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. కానీ ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవలేదు. ఉగ్రదాడి జరిగిన 11 రోజుల తర్వాత, ముఖ్యమంత్రి ఢిల్లీ చేరుకుని ప్రధానమంత్రిని కలిశారు. పహల్గామ్ దాడి తర్వాత, జమ్మూ కాశ్మీర్‌లో గట్టి భద్రతా ఏర్పాట్లు ఉన్నాయి. ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు నిర్వహిస్తున్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ దాడిపై దర్యాప్తు చేస్తుండగా సైన్యాన్ని అప్రమత్తం చేశారు. NIA బృందం శ్రీనగర్‌లో మకాం వేస్తోంది. ప్రాథమిక దర్యాప్తు నివేదికను కూడా NIA శనివారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించాల్సి ఉంది.

# బాంబు ఇస్తే, పాకిస్థాన్‌పై పోరాటానికి సిద్ధంగా ఉన్నా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు వినిపిస్తున్న వేళ కర్ణాటక మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆత్మాహుతికి బాంబు ఇస్తే, పాకిస్థాన్పై పోరాటానికి సిద్ధంగా ఉన్నానని కర్ణాటక గృహా నిర్మాణశాఖ మంత్రి బీజడ్ జమీర్ అహ్మద్ఖాన్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. ఇది హేయమైన చర్య. ఉగ్రవాదానికి వ్యతరికేంగా పోరాడేందుకు మనమంతా ఏకమవ్వాలి. పాకిస్థాన్తో మనకు ఎలాంటి సంబంధాలు లేవు. పాక్ ఎప్పటికీ భారతదేశానికి శత్రు దేశమే. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంగీకరిస్తే ఆ దేశంపై యుద్ధాన్ని ప్రారంభించేందుకు సిద్దంగా ఉన్నా. అందుకోసం నాకు ఆత్మాహుతి బాంబు ఇవ్వండి' అని జమీర్ అహ్మద్ ఖాన్ అన్నారు.

**పాక్లో సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయా? : కాంగ్రెస్ ఎంపీ**

ఇదిలా ఉండగా, పాకిస్థాన్ భూభాగంపై భారత్ జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ గురించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. భారత్ చేసిన సర్జికల్ స్ట్రైక్స్కు ఆధారాలు చూపించాలని పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జీత్ సింగ్ చన్నీ వ్యాఖ్యలకు బీజేపీ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. దీంతో వెనక్కి తగ్గిన చరణ్జీత్ సింగ్ తాను ఎలాంటి ఆధారాలు అడగలేదని తెలిపారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మేము కట్టుబడి ఉన్నామని, అందుకు ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని అన్నారు. దాడి వెనుక ఉన్న వారికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కానీ, పాకిస్థాన్ భూభాగంపై భారత్ చేసిన సర్జికల్ స్ట్రైక్ పై పలు అనుమానాలు ఉన్నాయని అన్నారు. స్ట్రైక్స్ జరిగినట్లు నాకు తెలిడం లేదు. మన దేశంపై బాంబు వేస్తే మనకు తెలియదా? పాక్లో సర్జికల్ స్ట్రైక్ చేశారని అంటున్నారు. కానీ అక్కడ అలాంటి ఏమి జరగినట్లు లేదు. ఎవరూ కూడా దీని గురించి మాట్లాడలేదు' అని అన్నారు.

**ఆధారాలు కావాలా- పాక్కు వెళ్లి చూసుకోండి'**

దీనిపై స్పందిస్తూ దిల్లీ మంత్రి మజీంద్ సింగ్ సిర్సా తీవ్రంగా మండిపడ్డారు. 'మన దళాల సామర్థ్యాలను కాంగ్రెస్ నేతలు తక్కువగా అంచనా వేస్తున్నారు. ఆ పార్టీ నేతలు, గాంధీ కుటుంబం ఆలోచనా విధానం ఏంటో అర్థమవుతోంది. సర్జికల్ స్ట్రైక్స్‌పై ఆధారాలు కావాలంటే వారంతా పాకిస్థాన్‌కు వెళ్లి చెక్ చేసుకోవచ్చు' అని బదులిచ్చారు. దీంతో చరణ్‌జీత్ వెనక్కి తగ్గి, తాను ఆధారాలు అడగలేదని అన్నారు. పాక్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా, కాంగ్రెస్ దానికి మద్దతునిస్తుందని వ్యాఖ్యానించారు.

# పంటలను కొంటారా? కొనరా?

**తరువాయి భాగం**

తూకం తగ్గుతోందని, అకాల వానలకు తడిచి ముద్దవుతోందని ఆయన తెలిపారు.

రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి అన్నదాతల ఆరుగాలం శ్రమ ఆవిరవుతోందని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేకేశ్వర్, ఆలూర్, నందిపేట్ ఆర్మూర్ రూరల్ తదితర మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున వరి పంట పండించారని ఆయన తెలిపారు. అయితే ధాన్యం కొనేదిక్కులేక రైతుల దైన్యం వర్ణనాతీతమని ఆయన చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. అటు ఐకేపీలు, ఇటు సొసైటీలు ఎవరికి వారుగా కేంద్రాలు తెరిచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నప్పటికీ కల్లాలపై ధాన్యం రాశులు మాత్రం కదలడం లేదని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ధాన్యం కొనేందుకు అనేక కొర్రీలు పెడుతున్నారని, రైతులను అవమానిస్తున్నారని, ధాన్యం అమ్ముడుపోక రైతులు నానా అవస్థలు పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న దయనీయ పరిస్థితి చూస్తుంటే పంటల కొనుగోలుపై సర్కార్ మాటలు నీటిమూటలేనని విధితమవుతోందని జీవన్ రెడ్డి విమర్శించారు. చివరి గింజ వరకూ కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అదే అరిగిపోయిన రికార్డును పదేపదే వినిపిస్తున్నా ఎక్కడా కొంటున్న దాఖలాలు లేవని, గన్నీ బ్యాగులు, కాంటాలు, లారీలు కనిపించడం లేదని ఆయన తెలిపారు. ఇకనైనా గిట్టుబాటు ధరకు పంటంతా కొనకపోతే రైతాంగం ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన స్పష్టం చేశారు. అన్నదాతల ఆగ్రహాన్ని సర్కార్ చవి చూడకతప్పదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

**తరువాయి భాగం**



ప్రభాకర్ గాంధీ కుటీర్ బస్తీలో లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు పెరిగిన రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేస్తామని తెలిపారు. నగరంలో ఎన్నికల కోడ్ ఉండటం వల్ల గత నెల సన్న బియ్యం పంపిణీ చేయలేకపోయామని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందజేస్తామని స్పష్టం చేశారు. హిమాయత్ డివిజన్‌లోని ఆదర్శ బస్తీలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సంద ర్భంగా ప్రొటోకాల్ రగడ నెలకొంది. ఖైరతాబాద్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి ఫొటోను ఫ్లెక్సీపై పెట్టకపోవడంతో ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై ఆమె అసహనం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పంపిణీ చేస్తున్న క్రమంలో దానం పక్కన విజయారెడ్డి నిలబడి ఉండగా ఆమెను పక్కకు వెళ్లాలి అని దానం చెప్పారు. దీంతో నీ పని చూసుకో అంటూ విజయారెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు. అక్కడే ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని విజయారెడ్డిని సముదాయించారు. కార్యక్రమం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లుతున్న సమయంలో విజయారెడ్డి అనుచరులు, కాంగ్రెస్ మహిళా నేతలు పొన్నం ప్రభాకర్‌తో ఈ అంశంపై మాట్లాడగా తరువాత మాట్లాడుదామని చెప్పి వెళ్లిపోయారు. ఉద్దేశ్యపూర్వకంగానే విజయారెడ్డి ఫొటో పెట్టలేదని, పార్టీ కోసం పనిచేసే వారిని గుర్తించడం లేదని ఆమె అనుచరులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.



# మణిపూర్‌లో హింస మొదలై రెండేళ్లు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మణిపూర్‌లో మైతీ, కుకీ జాతుల మధ్య హింస మొదలై రెండేళ్లు పూర్తయ్యాయి. జాతి హింస రెండో ఏడాది సందర్భంగా శనివారం ఇంఫాల్ లోయలో 'సింత లెప్పా'గా వ్యవహరించే బంద్ పాటించారు. దీంతో రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. విద్యా, వ్యాపార సంస్థలను మూసివేశారు. ప్రజా రవాణా సేవలను నిలిపివేశారు. అశాంతి తలెత్తే అవకాశం ఉండటంతో ఇంఫాల్ అంతటా భద్రతా దళాలను మోహరించారు. కాగా, మణిపూర్ సమగ్రతపై సమన్వయ కమిటీ శనివారం ఖుమాన్ లాంపక్ స్టేడియంలో మణిపూర్ పీపుల్స్ కన్వెన్షన్ నిర్వహించింది. ప్రజలు రోజువారీ కార్యక్రమాలను నిలిపివేసి ఈ సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేసింది. మణిపూర్‌లో కొనసాగుతున్న సంక్షోభంపై చర్చించడంతోపాటు హింసాకాండలో మరణించిన వారికి కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి అర్పించనున్నారు. మరోవైపు కుకీ, జో ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్వదేశీ గిరిజన నాయకుల వేదిక శనివారాన్ని 'విభజన దినోత్సవం'గా పాటించింది. జాతుల సంఘర్షణకు ఏకైక పరిష్కారం ప్రత్యేక పరిపాలన అని ఈ తెగలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే తమను కుకీల్లో కలపడానికి ఇష్టపడని థాడౌ కమ్యూనిటీకి చెందిన థాడౌ ఇన్పి మణిపూర్ (టీఐఎం) మే 3ను 'శాంతి దినోత్సవం'గా జరుపుతున్నది. కాగా, ఆదిపత్య మైతీ తెగకు ఎస్టీ హోదాను అధికార బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో 2023 మే 3 నుంచి మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణ మొదలైంది. రెండేళ్లుగా కొనసాగిన హింసాకాండలో 250 మందికిపైగా మరణించగా సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు.అయితే హింసను ప్రేరేపిస్తున్నట్లుగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 9న సీఎం ఎన్ బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. మణిపూర్‌లో శాంతిభద్రతల పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సిఫార్సుతో ఫిబ్రవరి 13 నుంచి రాష్ట్రపతి పాలన అమలవుతున్నది.



# విలాసాల పొదరిల్లు... రాజపుష్ప భవనాలు

**కొనుగోలుదారులకు విలాసవంతమైన పొదరిళ్లను అందించడంలో రాజపుష్ప ముందు వరుసులో ఉంటుంది. లగ్జరీ, అల్ట్రా ప్రీమియం ప్రాజెక్టులకు చిరునామాగా నిర్మాణాలు చేపడుతున్న ఆనతి కాలంలోనే లగ్జరీ ప్రాజెక్టులకు చిరునామాగా మారింది. నిర్మాణ రంగంలో ఆధునాతన టెక్నాలజీ, నిర్మాణశైలిని అందిపుచ్చుకుంటూనే "క్వాలిటీ, టైమ్లీ డెలివరీ" పునాదులపై తమకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంటుంది. దాదాపు రెండు దశాబ్దాల కాలంగా 40 మిలియన్ల చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంలో రెసిడెన్షియల్, కమర్షియల్, విల్లా ప్రాజెక్టులను ఆ నిర్మాణ సంస్థ చేపట్టింది. ఇక హార్ట్ ఆఫ్ ద హైదరాబాద్‌గా మారిన ఐటీ కారిడార్‌లో లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, వరల్డ్ క్లాస్ ఆఫీస్ స్పేస్ ప్రాజెక్టులను అందిస్తూ మార్కెట్‌లో దూసుకుపోతుంది. మెరుగైన జీవన ప్రమాణాలు, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, అన్నింటి కంటే నాణ్యమైన నిర్మాణాలతో హైదరాబాద్ నగర రియల్ ఎస్టేట్ రంగంలో రాజపుష్ప దూసుకుపోతుంది.**

## లగ్జరీ ప్రాజెక్టులకు చిరునామాగా రాజపుష్ప నిర్మాణ సంస్థ

## ప్రీమియం ప్రాజెక్టులే లక్ష్యంగా ఐటీ కారిడార్‌లో నిర్మాణాలు

## లగ్జరీ జీవనశైలికి అనుగుణంగా ప్రాజెక్టులు

విశాలభారతి, హైదరాబాద్ :

నగరంలో విస్తరించిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ రంగానికి విపరీతమైన డిమాండ్ ఉంది. దీనికి తోడు బ్యాంకింగ్ అవకాశాలతో వనరుల లభ్యత పెరిగి, ఆర్థిక ప్రణాళికకు అనుగుణంగా సొంతింటిని నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలోనే నగరంలో లగ్జరీ ప్రాజెక్టుల నిర్మాణానికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. దేశంలోని అన్ని మెట్రో నగరాలతో సమానంగా నగరంలో మౌలిక వసతులు, వాణిజ్య, వ్యాపార అవకాశాలతో లగ్జరీ ప్రాజెక్టుల రాక విపరీతంగా పెరిగింది. ఆఫర్డబుల్ ప్రాజెక్టులల్లో నివాసం ఉన్న వారంతా మారిన జీవనశైలికి అనుగుణంగా ఉండే ఇండ్లను కొనుగోలుచేస్తున్నారు. ఈ క్రమంలోనే మౌలిక వసతులతోపాటు హోదాను ప్రతిబింబించే రీతిలో ఉండే లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులతో జనాలను రాజపుష్ప నిర్మాణ సంస్థ ఆకర్షిస్తోంది. ఫెసిలిటీస్, డిజైనింగ్, అభిరుచులకు అనుగుణంగా లగ్జరీ విల్లా, వరల్డ్ క్లాస్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులు క్రమంగా అందుబాటులోకి తీసుకువస్తోంది.

### క్వాలిటీ ప్రాజెక్టులకు ప్రాధాన్యత...

2006లో హైదరాబాద్ నిర్మాణ రంగంలో అన్నదమ్ములైన పారుపాటి జయచంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి త్రయంగా ఏర్పాటైన రాజపుష్ప ప్రాపర్టీస్ తొలి ప్రాజెక్టును అత్తాపూర్‌లో చేపట్టింది. అప్పటి నుంచి ఐటీ రంగం విస్తరిస్తున్నట్లుగానే ఫైనాన్షియల్ డిస్ట్రిక్, గచ్చిబౌలి, నార్సింగి, తెల్లాపూర్, కోకాపేట్, కొండాపూర్ ప్రాంతాల్లో రెసిడెన్షియల్, కమర్షియల్, విల్లా ప్రాజెక్టులను తీర్చిదిద్దుతుంది. ఈ 19ఏళ్ల నిర్విరామ అనుభవంలో చేపట్టిన ప్రతి ఒక్క ప్రాజెక్టు కూడా నాణ్యత, ప్రమాణాలకు లోబడి ధృడమైన నిర్మాణాలుగా నిలుస్తున్నాయి. అన్ని రకాల సెగ్మెంట్లలో అనుభవం ఉన్న రాజపుష్ప నిర్మాణ సంస్థ చేపట్టిన రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ఎంతోగానో ఆకట్టుకునేలా ఉంటాయి. విలాసవంతమైన వసతులతో, ఇంద్రభవనాలను పోలినట్లుగా ఉండే నిర్మాణ శైలితో క్వాలిటీ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.

### లగ్జరీ ప్రాజెక్టులకు కేరాఫ్

కస్టమర్ల అభిరుచులను తెలుసుకుని, అలాంటి ప్రాజెక్టులను నిర్మించడంలో రాజపుష్ప విధానమే అందరి కంటే భిన్నం. ఎంతో వైవిధ్యమైన నిర్మాణశైలితో ప్రాజెక్టులను చేపట్టి జనాలను ఆకట్టుకోవడమే రాజపుష్ప బిజినెస్ స్ట్రాటజీ కూడా. చేపట్టిన తొలి అపార్టుమెంట్ నుంచి అందుబాటులోకి వచ్చే లగ్జరీ ప్రాజెక్టుల వరకు ఇదే విధానాన్ని పాటిస్తూ... వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఇటీవల కాలంలో కస్టమర్లు విలాసవంతమైన ఇళ్లకు ఆసక్తి చూపుతున్నారు. 16 ఏళ్ల నిర్మాణ రంగంలో ఉన్న అనుభవంతో చేపట్టిన ప్రతి ప్రాజెక్టును లగ్జరీగానే నిర్మించడమే రాజపుష్పకు కేరాఫ్‌గా మారింది. ఇక ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో చేపట్టిన రాజపుష్ప ప్రాజెక్టులన్నీ ల్యాండ్ మార్క్‌గా మారింది.




### హైరైజ్ ప్రాజెక్టులను ఆవిష్కరించిన రాజపుష్ప...

**ఐటీ కారిడార్ సమీపంలో హైరైజ్ ప్రాజెక్టులకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో... కొత్తగా మూడు విలాసవంతమైన ఆకాశహర్మ్యాలను ఆవిష్కరించింది. ఇందులో మంచిరేవులలో 12.96 ఎకరాల విస్తీర్ణంలో 55 ఫ్లోర్లలో నిర్మించనున్న రాజపుష్ప ఇన్ఫీనియా ఉండగా... ఒక్కో ఫ్లాటు సైజు 3వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఇక కోకాపేట్ నియోపోలిస్‌లో నిర్మిస్తున్న కాసా లగ్జరా ప్రాజెక్టును 7ఎకరాల విస్తీర్ణంలో 51 అంతస్తులతో నిర్మిస్తోంది. దీంతోపాటు తెల్లాపూర్‌లో 56 ఫ్లోర్లతో నిర్మిస్తున్న రాజపుష్ప ఆరేలియా ప్రాజెక్టును 12.5 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టింది. ఇలా కేవలం లగ్జరీ అపార్టుమెంట్లతో ప్రీమియం లివింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు సిద్ధం అవుతుంది.**

ఇలా ప్రీమియం అపార్టుమెంట్ల నిర్మాణంలో సంస్థకు ఉన్న గుర్తింపుతో చేతి నిండా భారీ ప్రాజెక్టులను కలిగి ఉంది. అన్ని నిర్మాణ అనుమతులతోపాటు, రెరా గుర్తింపు రావడంతో త్వరలో 40, జీ+39 ఫ్లోర్లతో రెండు ప్రాజెక్టులను లాంచ్ చేయనునుంది. తెల్లాపూర్ కేంద్రంగా 24 ఎకరాల విస్తీర్ణంలో ఉండే రాజపుష్ప ఇంపిరీయా హైరైజ్, 28 ఎకరాల్లో సెరిన్ డే విల్లా ప్రాజెక్టు, నార్సింగిలోని 23.75 ఎకరాల్లో ప్రొవిన్సియా ప్రాజెక్టులు ప్రీమియం లైఫ్ స్టయిల్ కోరుకునేవారిని ఎంతగానో ఆకట్టుకుంటాయి. 13502880 చదరపు అడుగుల పరిధిలో 2, 3 బీహెచ్‌కే ప్రాజెక్టులను వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో చేపడుతున్నాం. ఫారిన్ కల్చర్ తరహాలో హైరైజ్ భవనాలను ఆస్వాదించేందుకు ప్రాధాన్యతనివ్వడంతో లగ్జరీ ప్రాజెక్టులను చేపడుతోంది.

ఐటీ కారిడార్‌లో ప్రీమియం అపార్టుమెంట్ ఫ్లాట్లకు, లగ్జరీ విల్లాలు, కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ ఉండటంతో ఇప్పటివరకు అటువైపే ప్రాజెక్టులను చేపడుతోంది. మంచి లోకేషన్, రవాణా ఫెసిలిటీ, ఇతర సోషల్ ఇన్ ఫ్రాను ప్రామాణికంగా తీసుకుని నిర్మించే రాజపుష్ప చేతిలో బడా ప్రాజెక్టులే ఉన్నాయి. తెల్లాపూర్ కేంద్రంగా 28 ఎకరాల విస్తీర్ణంలో 254 విల్లాలతో నిర్మిస్తున్న రాజపుష్ప సెరిన్ డేల్ ప్రాజెక్టు ఉండగా... ఐటీ కారిడార్ కు సమీపంలో మంచి ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీలో ఉండాలని కోరుకునేవారికి అనువైన ప్రాజెక్టుగా నిలుస్తోంది. 270350 చదరపు గజాల విస్తీర్ణంలో 48శాతం ఓపెన్ స్పేస్‌తో నిర్మించిన ఈ ప్రాజెక్టు రేరా అనుమతులు కూడా ఉన్నాయి. తెల్లాపూర్ కేంద్రంగా నిర్మించిన లగ్జరీ అపార్టుమెంట్ ప్రాజెక్టు రాజపుష్ప ఇంపీరియా. 24 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు 40 అంతస్తుల హైరైజ్ ప్రాజెక్టు. 1350చదరపు అడుగుల విస్తీర్ణం నుంచి 2800 చ. అడుగుల విస్తీర్ణంలో ఉండే ఫ్లాట్లతో త్వరలో కస్టమర్లకు అందజేయనున్నారు. అదేవిధంగా నార్సింగిలో చేపట్టిన ప్రీమియం లగ్జరీ అపార్టుమెంట్ ప్రాజెక్టుగా రాజపుష్ప ప్రొవిన్షియా నిలుస్తోంది. 23.75ఎకరాల్లో 39 అంతస్తులతో నిర్మిస్తున్న హైరైజ్ ప్రాజెక్టులో మొదట దశ గృహప్రవేశాలకు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో ఫ్లాటు కొనుగోలుదారులకు సులభతరమైన చెల్లింపు విధానాలను అందిస్తోంది. ఫ్లాటు ధరలో సగం చెల్లించి బుక్ చేసుకుని, మిగిలిన మొత్తాన్ని హ్యాండోవర్ సమయంలో చెల్లించుకునే వెసులుబాటు కల్పిస్తోంది. రెండు, మూడు దశల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయనుండగా.. క్వాలిటీ, ప్రీమియం లగ్జరీ ప్రాజెక్టులలో ఒకటి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
04.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# యువ జర్నలిస్టు బొల్లోజు రాజేష్ మృతి

విశాలభారతి, హైదరాబాద్:

యువ జర్నలిస్టు బొల్లోజు రాజేష్ (బిట్టు) బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మూడు రోజుల క్రితం రాజేష్ అనారోగ్యానికి గురయ్యాడు. తన స్నేహితులు ఎస్ఆర్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ రెండు రోజులు చికిత్స పొందిన అనంతరం నిమ్స్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి 11 గంటలకు రాజేష్ మృతి చెందాడు. ఆంధ్రప్రభ పత్రికలో డిజైనర్ గా కెరీర్ ప్రారంభించిన రాజేష్ అనంతరం మన తెలంగాణ, ఆంధ్రజ్యోతి, మనం, వెలుగు, బిగ్ టీవీ స్వేచ్ఛ తదితర మీడియా సంస్థల్లో సీనియర్ డిజైనర్ గా కొనసాగారు. రాజేష్ స్వస్థలం నల్గొండ జిల్లా మిర్యాలగూడ కాగా చిన్నప్పటి నుంచే కుటుంబంతో హైదరాబాద్ లో ఉంటున్నారు. కొల్లూర్ లోని డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో రాజేష్ అంత్యక్రియలు నిర్వహించారు. రాజేష్ మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



బెస్ట్ డిజైనర్ గా అనేక మీడియా సంస్థల్లో పని చేసిన రాజేష్ చిన్న వయసులోనే మరణించడం బాధాకరమని ఆయని పేర్కొన్నారు.

## కాలిపోయిన గుడిసె వాసులకు ఆర్థిక సహాయం

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావినారాయణరెడ్డి కాలనీ (ఫేస్3)లో భూదాన్ భూమిలో పేద ప్రజల గుడిసె వేసుకొని జీవనం కొనసాగిస్తున్నా తరుణంలో ప్రమాదవశాత్తు గుడిసెలు కాలిపోయిన బాధితులకు రావి నారాయణరెడ్డి ట్రస్ట్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేసిన ట్రస్ట్ ట్రెజరర్ ఉజ్జిని రత్నాకర్ రావు నిత్యవసర సరుకుల సహాయ నిధికి గాను 20వేల రూపాయలు అందిస్తున్న...సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి , భూ పోరాట కమిటీ నాయకులు,పెద్ద అంబర్పేట్ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరీష్ సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా అక్రమ నిర్మాణాలు

- అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- భారీగా ప్రభుత్వ ఖజానాకు గండి
- మామూళ్ల మత్తులో ఉన్నత అధికారులు

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

హయత్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి మునగనూరు అమ్మగల్ రోడ్డుతో పాటు ఇంజాపూర్ రోడ్డు నందు యాదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్వాహకులు,అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల వెలుస్తున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు, పైరవికారుల అండదండలతో అనుమతులు లేకుండా దర్జాగా షెడ్ల నిర్మాణం చేపడుతూ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే విషయంపై అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం లేదు, పైగా కొంతమంది సిబ్బంది చేతివాటం ఉపయోగిస్తూన్నారు. పైరవికారుల వల్ల అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి, అధికారుల అండదండతోరాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా షెడ్ నిర్వాహకులు. మన్సురాబాద్ డివిజన్ లోని విజయనగర్ కాలనీ కమాన్ పక్కన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికుల ఆరోపణలు ఉన్నాయి, అలాగే హయత్ నగర్ డివిజన్ లోని అమ్మగల్ పాత హయత్ నగర్ రోడ్డు నందు యదేచ్ఛగా షెడ్లను నిర్మిస్తూన్నారు అని, స్థానికులు తెలపగా ఇప్పటివరకు షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇదేచ్ఛగా నిర్మాణాన్ని పూర్తి చేస్తున్న నిర్వహకులు,ఇదే విషయమై స్థానికులు అధికారులకు తెలుపగా వారు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా షెడ్డు నిర్మాణం మాత్రం రాత్రికి రాత్రి చేపట్టారు దీంతో అక్రమంగా నిర్మిస్తున్న ఈ నిర్మాణాల్లో అధికారుల కను సన్నాల్లోనే జరుగుతున్నాయని స్థానికుల తెలిపారు, వారు చూసి చూడనట్లుగా వ్యవహరించడానికి గల కారణాలేంటో తెలియడం లేదంటూ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ నిర్మాణాలను చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేకంగా అక్రమార్జన మీద శ్రద్ధ పెట్టాలని, అక్రమాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఆ అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోపోవడం విడ్డూరంగా ఉందని ముక్కుమీద వేలు వేసుకుంటున్నారు, కమర్షియల్ నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నయి, అయినా అధికారులు నామమాత్రం నోటీసులు పంపిస్తున్నారు తప్ప, అక్రమ నిర్మాణదారుల మీద మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని, అన్నీ తెలిసినా ఎందుకో పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని విమర్శలు టౌన్ ప్లానింగ్ అధికారులపై వినిపిస్తున్నాయి.



ఇంజాపూర్ రోడ్డులో షెడ్ నిర్మాణ పనులు



మునగనూరు రోడ్డులో అక్రమ నిర్మాణం



హయత్ నగర్ నుండి కుంట్లూర్ రోడ్డులో విజయనగర్ కమాన్ వద్ద



# వర్షార్పణం రైతుకు కోలుకోని దెబ్బ

- మార్కెట్లో తడిసిన ధాన్యం
- కన్నీరుమున్నీరవుతున్న రైతులు
- చేతికొచ్చే వేళ పంటలను ఊడ్చేసిన అకాల వర్షం

ఆమనగల్లు,విశాలభారతి:

ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలను అతలాకుతలం చేస్తున్నది. కళ్లెదుటే ధాన్యం కొట్టుకుపోతుంటే కాపాడుకునేందుకు అన్నదాతలు విశ్వప్రయత్నాలు చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. శనివారం ఆమనగల్లు పట్టణంలో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యం తడిసిముద్దయింది. దీంతో రైతులుకన్నీరు మున్నీరవుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునే ప్రయత్నంలో వర్షం ముంచేసింది.



# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

- పంట నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకుంట
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు,విశాలభారతి:

ఆకాల వడగండ్లు, వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకునేందుకు కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చెప్పారు. శనివారం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లో పాల్గొన్న ఆయన మండలంలోని ఎక్వాయిపల్లి, మద్రిపల్లి గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆమనగల్లు లో 49 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లను వారి పేరిట అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, ఫ్రీ కరెంట్ ప్రగతికి దోహదపడుతున్నాయని, అర్హులైన నిరుపేదలకే సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత బస్సు ప్రయాణంకు ప్రతి నెల 330, కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తున్నట్లు, కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు 18 కొత్త బస్సులను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అర్హులైన పేదలందరికీ ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ లలిత, మహేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




# జూన్ 5న అయోధ్య రామదర్బార్‌లో విగ్రహాల ప్రతిష్ఠ

- 6 నుంచి దర్శనం కోసం భక్తులను అనుమతి
- శ్రీరామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

అయోధ్య రామాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రామాలయం మొదటి అంతస్తులోని రామ దర్బార్లో దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ముహూర్తం ఖరారైంది. పవిత్రమైన గంగా దసరా రోజున జూన్ 5న దేవతామూర్తులను ప్రతిష్ఠించనున్నారు. తర్వాతి రోజు (జూన్ 6) నుంచి రామయ్య దర్శనం కోసం భక్తులను అనుమతించనున్నారు. జూన్ 3 నుంచి అయోధ్య రామమందిరంలో మూడు రోజులపాటు మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయి. అన్ని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు జూన్ 5తో ముగుస్తాయి. ఆ తర్వాత రామ భక్తులకు దర్శనం లభిస్తుంది. రామదర్బార్లో రామయ్య, సీత, లక్ష్మణుడు, ఇతర దేవుళ్ల దర్శనం కోసం శ్రీరామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు కీలక నిర్ణయం తీసుకుంది. ముందుకుగా వచ్చేవారి కోసం 750పాస్లను జారీ చేయాలని నిర్ణయించింది. దేవాలయ ప్రాంగణంలో సమావేశమైన ఆలయ కమిటీ ఈ మేరకు వెల్లడించింది. నిర్మాణ పనులను పరిశీలించిన ఛైర్మన్ రామాలయ నిర్మిస్తున్న ఎల్ అండ్ టీ, టాటా ఇంజినీర్లతో కలిసి ఆలయ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనుల పురోగతిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ సముదాయంలో నిర్మిస్తున్న ఏడు దేవాలయాల పనులు మే నెల చివరినాటికి పూర్తవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే రామాలయ సముదాయంలోని రెండు దేవాలయాల్లో మినహా అన్నింట్లోనూ ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించారని నృపేంద్ర మిశ్రా తెలిపారు. మే 23న రామ దర్బార్ గర్భగుడిలో విగ్రహాలు ప్రతిష్ఠిస్తామని వెల్లడించారు. మే 30కంటే ముందే లక్ష్మణుడి విగ్రహాన్ని శేషావతార్ ఆలయంలో ప్రతిష్ఠ చేస్తామని పేర్కొన్నారు. అన్ని దేవాలయాలలో విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత పూజలు స్పష్టం చేశారు.
"జూన్ 3 5 వరకు అయోధ్య రామాలయంలో మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయి. ఆ తర్వాత భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేస్తాం. మొదటి అంతస్తులో భక్తుల బరువు, రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాన్ని నిర్మించాం. మొదటి అంతస్తులోకి భక్తుల ప్రవేశం ఆధారంగా సీబీఆర్ఐ రూర్కీ మూడు నెలల పాటు అధ్యయనం నిర్వహిస్తుంది. ఆలయంలోని రాళ్లు ఏమైనా దెబ్బతిన్నాయా లేదా అని పరిశీలిస్తుంది. అందుకు ఆలయంలో 10 సెన్సార్లు ఏర్పాటు చేశాం." అని నృపేంద్ర మిశ్రా తెలిపారు.





# ఉగ్రవాదుల్ని వదిపెట్టం

- దాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు
- 26 మంది ప్రాణాలు కోల్పోయారు
- ప్రధాని నరేంద్ర మోదీ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మరో సారి మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శనివారం అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది
జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు.
మీశనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ‘ మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని రెండు దేశాలు నమ్ముతున్నాయి. టెర్రరిస్టులపై .. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాము. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచాము’ అని అన్నారు.

### పేటలో ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్

**సూర్యాపేట,విశాలభారతి:**

ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 7, 9,15. బాల, బాలికలకు చెస్ సెలక్షన్స్ మే 4న నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ అండర్ 7,9,15 బాల, బాలికలకు స్థానిక (టి.టి.డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు మరియు షీల్డ్స్,మెడల్స్ ప్రశంస పత్రాలు అందిఇస్తామని, ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

# GENERAL NEWS



## వడగళ్లతో పంట నష్టపోయిన
# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలి
- రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**ఆమనగల్లు,విశాల భారతి:**

వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రాత్రి ఈదురుగాలులు,వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. శనివారం మండలంలోని ఏక్వాయిపల్లి, మర్రిపల్లి,ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఏక్వాయిపల్లి గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసన సభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ వీరయ్య, చరికొండ మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహ రైతులువీరయ్య,బిక్షపతి,నర్సింహ,యాదయ్య,బాలయ్య,కృష్ణయ్య నాయకులు నర్సింహ, జంగయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస పెట్టె సర్కారు ఉండడం సిగ్గుచేటు

- తడిసిన ధాన్యన్ని కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నిరసన

**ఆమనగల్లు,విశాలభారతి:**



సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలతో రైతులు నిండా మునిగారని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్ డిమాండ్ చేశారు. శనివారం అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనాలని, పంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.సర్కారు నిర్లక్ష్యం కారణంగా కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం, కొనుగోలు చేసి లారీలకు ఎత్తని ధాన్యం సైతం తడిసి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై కాంగ్రెస్ సర్కారు కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నదని,రైతులను గోసపెడితే అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. గన్నీ బ్యాగులు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో సర్కారు ఉండడం సిగ్గుచేటని, రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే కళ్లకు కనబడడం లేదా అంటూ మండిపడ్డారు. బోనస్ ఇస్తామని బోగస్ చేశారని ఆరోపించారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.60వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ ,వడ్డే వెంకటేష్,శివకుమార్,గణేష్, శివ, వెంకటేష్, యాదయ్య, గణేష్, రాజు, ధర్మ, సోమల, వస్య, బుజ్జి, శారద, శిరోలి, మారోని, యాదమ్మ, జంగయ్య, రాములు, నరేష్, రమేష్, శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వడగాల్పులకు ప్రజలు ఇబ్బందులు పడకుండా అవగాహన కల్పించాలి.
- వేసవిలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**సూర్యాపేట,విశాలభారతి:**

జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ప్రజలు ఎండ తీవ్రత తో వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కలెక్టర్ వివరించారు.ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు ఆయన సూచించారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడదెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో వేసవి తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎక్కువగా ప్రచారం చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. వేసవి కాలంలో పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.



# శిక్షణ శిబిరాలు అభినందనీయం

- పాపిశెట్టి రాము

**ఆమనగల్లు,విశాలభారతి:**

వేసవి సెలవులను సద్వినియోగం చేసేందుకుప్రతి యేటా శృతిలయ కల్చర్ అకాడమీ అధ్యక్షులు చిత్తరంజన్ దాస్ ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని,వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సంఘ సేవకులు పాపిశెట్టి రాము సూచించారు.పట్టణంలోని శృతిలయ కళ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాపిశెట్టి రాము హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అతిథులను అకాడమీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా పలువురు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్బంగా పాపిశెట్టి రాము మాట్లాడుతు చిన్ననాటి నుంచే విద్యార్థులకు చదువుతోపాటు సంగీత విద్యను నేర్పించాలని, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న శృతిలయ కల్చర్ అకాడమీ సేవలు ప్రశంసనీయమన్నారు. పేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఈ స్థాయిలో ఉన్నానని మీరు కూడా ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మీ అమ్మానాన్నకి మీ ఊరికి మంచి పేరు తేవాలని సూచించారు.వేసవి శిక్షణ పొందుతున్న విద్యార్థులు చదువుతోపాటు జీవిత నైపుణ్యాలు, నైతిక విలువలు ఆటపాటలతో విద్యార్థులకు పలు అంశాల పైన శిక్షణ ఇస్తున్నటువంటి శృతిలయ కల్చర్ అకాడమీని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిబిఎచ్ఎస్ మహమూద్, తదితరులు పాల్గొన్నారు



## నందిపేట్ గ్రామ అభివృద్ధికి నిధులు
# మంజూరు చేయాలని వినతి

**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మెయిన్ రోడ్ సెంట్రల్ లైటింగ్, స్మశాన వాటికకు కాంపౌండ్, డిగ్రీ కళాశాల మరియు ఉర్దూ కళాశాలకు రోడ్డు డ్రైనేజ్ ల కొరకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయిస్తానని వినయ్ రెడ్డి సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మాయి సుధాకర్, ఎర్రం మురళి, సాంబారు నారాయణ, మందమహిపాల్, మచ్చర్ల సాగర్,సాయన్న, ఎర్రం సుబ్బముత్యం, మంతెన శ్రీనివాస్, బూడ చిన్నయ్య, నాగుల అశోక్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది పెండింగ్
# వేతనాలు విడుదల చేయాలి

- ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ఉపాధి హామీ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు.



**సూర్యాపేట,విశాలభారతి:**

గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ సిబ్బంది వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా ఉపాధి సిబ్బంది అయిన ఏపీవో, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లకు మూడు నెలల నుండి వేతనాలు రావడంలేదని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు 4 నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతున్న ఉపాధి హామీ సిబ్బంది వేతనాలను పెంచకపోగా నెలల కొద్ది వేతనాల బకాయిలు ఇవ్వకపోవడంతో ఉపాధి హామీ సిబ్బంది కుటుంబాలు అర్థకలితో అలమటిస్తున్నాయన్నారు. సిబ్బందికి వేతనాలు లేకుంటే వాళ్లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి గ్రామీణ ఉపాధి కూలీలకు పనులు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఉపాధి హామీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ కూలీల వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీలు పనిచేస్తున్న సిబ్బందికి నెల నెల వేతనాలు ఇవ్వాలన్నారు. కేంద్రం నుండి వచ్చే ఉపాధి హామీ నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం తమ అవసరాల కోసం వాడుకోవడం చట్ట విరుద్ధమన్నారు. తక్షణమే ప్రభుత్వం ఉపాధి హామీ ఉద్యోగులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు వెంటనే విడుదల చేసి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ సిబ్బందికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు ఇస్తూనే వారికి అండదండలు ఇస్తుందన్నారు.



## దేశవ్యాప్తం సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

- మోదీ తెచ్చిన లేబర్ కోడ్ లను తిప్పి కొట్టుదాం
- బి మధు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**సూర్యాపేట,విశాలభారతి:**

మోదీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను కార్మిక లోకం సన్నద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.మధు పిలుపు నిచ్చారు.శనివారం జిల్లా కేంద్రం లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజేపీ కేంద్రం లో అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలం లో కార్మికులకు, కర్షకులకు ఉపయోగ పడే చట్టాలు తేకపోగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పార్లమెంటు సాక్షిగా మెజార్టీ బలం తో రద్దు చేసి కార్పోరేట్ కంపెనీలకు ఉపయోగపడే లేబర్ కోడులను తేవడం చూస్తే మోదీ ప్రభుత్వం ఎవ్వరీ ప్రయోజనాలు కాపాడుతున్నరో అర్థం అవుతుంది అన్నారు. జాతీయత పేరుతో అధికారం లోకి వచ్చిన మోదీ జాతి సహజ సంపదలను కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్నారని విమర్శించారు.భారత రాజ్యాంగానికి తూట్లు పొడిసి మనువాద రాజ్యాంగాన్ని తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసి కంపెనీ వ్యవసాయ చట్టాలను తెస్తున్నారన్నారని, కార్మిక కర్షక ఐక్యంగా జాతీయ కార్మిక సంఘాలు కలిసి చేస్తున్న సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కమిటీ అన్నీ రంగాల కార్మికులను కలిసి సమ్మె యొక్క ఉద్దేశ్యాన్ని ప్రచారం చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మాది వేంకటేశ్వర్లు, యాతకుల వెంకన్న, కొండమీది గోపి తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ పైలెట్ ప్రాజెక్టు
# సైదాపూర్ మండలం

- రైతులు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి.
- తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్.



**సైదాపూర్ ,విశారభారతి:**

ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంపై మొదటివిడతగా మండలంల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ స మస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.జూన్ 2వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారున్నారు. భూభారతి నూతన ఆర్వోఆర్చట్టంలో భాగంగా సైదాపూర్ పైలెట్ మండలంగా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు.రైతులు సందేహాలను సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులు మే 5,6 గొడిశాల, 7,8 రాయికల్,9 రామచంద్రాపురం,12,13 దుద్దనపల్లి,14,16 సోమారం,16,17 వెన్నంపల్లి,19,20 అమ్మనగుర్తి ఈ గ్రామాలలో మొదటి టీం సభ్యులు తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, మానకొండూరు నాయబ్ తహాసిల్దార్ సమ్మయ్య, రామడుగు నాయక్ తహసిల్దార్ అరుణ్,మండల్ సర్వేయర్ కుమారస్వామి, మండల రెవెన్యూ పరిశీలకులు 1 పిరిశెట్టి వినోద్ కుమార్, వీణవంక సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, వీణవంక ఆర్ ఐ నర్సయ్య, తిమ్మాపూర్ ఆర్ఐ హరీష్, కొత్తపెల్లి ఆర్ ఐ నదీమ్ రెండవ టీం సభ్యులు 5,6 ఆకునూర్ ,7,8 ఎక్లాస్పూర్,9 వెన్కేపల్లి,12,13 బొమ్మకల్,14,15 ఎలాబోతారం,16,17 సైదాపూర్,19,20 ఘనపూర్ రెండవ టీం సభ్యులు హుజురాబాద్ తహసీల్దార్ కనకయ్య, నాయబ్ తాహసిల్దార్ పుల్లెంల నాగార్జున గౌడ్, హుజురాబాద్ డిటి సాయికృష్ణ, గంగాధర్ డిటి వినయ్, కరీంనగర్ డిటి కిషన్, శంకరపట్నం మండల సర్వేయర్ రాజేంద్రప్రసాద్, మండల రెవెన్యూ పరిశీలకులు రెవెల్లి సతీష్, చిగురుమామి ,ఆర్ ఐ అరుణ్ కుమార్, కరీంనగర్ ఆర్ ఐ కనకరాజు గంగాధర మండల సర్వేయర్ మురళి పాల్గొంటారన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
04.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**ఆమనగల్లు,విశాలభారతి:**
ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమనగల్లు పట్టణం లోని గుర్రం గుట్ట కాలనీ చెందిన కావటి శ్రీకాంత్ (25) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. మృతుడు తుక్కుగూడలోని అమెజాన్ కంపెనీలో పని చేస్తూ రోజు ఆమనగల్లు నుండి రాకపోకలు సాగిస్తాడని తెల్లవారుజామున విధులు ముగించుకొని బైక్ పై వస్తున్న ఆయన బైక్ రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని బాబాయి తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.



## తెదేపా సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డుల పంపిణీ

**సికింద్రాబాద్, విశాలభారతి :**
తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసే విధానంలో భాగంగా కృషి చేస్తున్నామని ఆ పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లరపు శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల పూర్తి చేసిన తెదేపా సభ్యత్వం ప్రక్రియలో భాగంగా సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్లో అట్టహాసంగా నిర్వహించారు. తెదేపా సీనియర్ నాయకుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో అంబానగర్లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్యతిధిగా తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నవారందరికీ సభ్యత్వ కార్డులు అందజేసారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీఅని, పార్టీకి కార్యకర్తలే పునాదులు అని, వారి త్యాగలవల్లే పార్టీ తెలంగాణ లో అధికారంలో లేకపోయినా అత్యధిక కార్యకర్తలున్న పార్టీగా మన్ననలు పొందుతోందాన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగే ప్రవీణ్, సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, శ్రీశైలం, చంద్రమోహన్, రవి, రమేష్, యాదగిరితోపాటు సభ్యత్వం తీసుకున్నవారు పెద్దఎత్తున పాల్గొన్నారు



## జనగణన, కులగణన బిజెపి చారిత్రాత్మక నిర్ణయం

- ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీనివాస్
- కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**
దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని పురస్కరించుకొని, హయత్ నగర్ డివిజన్ పరిధిలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ బండారు భాస్కర్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడకగా రెండు రోజులలో ముగించారు పూర్తిస్థాయి కులగణన జరగలేదు.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సత్యనారాయణ, గోవింద చారి, వాస్పరి వెంకటేష్, యు శక్తిసింగ్,జాంజా నాయక్, లక్ష్మణ్,బాలు నాయక్, ఎర్ర శ్రీకాంత్,శంకర్ నాయక్, విష్ణు చారి,సూర్య నాయక్, బండారి శ్రీధర్, జంగారెడ్డి, భరత్ నాయక్, మనోహర్, శేఖర్,మహిళ నాయకురాలు పార్వతి గారు, గీతతోపాటు బీజేపీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చిర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం నుండి సికింద్రబాద్‌కి బస్సు

**కీసర, విశాలభారతి:**
శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నుండి సికింద్రాబాద్ స్టేషన్ వరకు కొత్తగా ఆర్టీసీ బస్సును శనివారం జెండా ఊపి ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజు ఠాగూర్ మరియు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్.తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో ఈ ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం జరిగింది.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ రోజు రోజు చిర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యం కోసం ఈ ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ధర్మకర్తలు మల్లరపు శ్రీహరి,కీసర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## 16వసారి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పిఆర్వో గా ఎంఏ పాషా ఏకగ్రీవ ఎన్నిక



**ఆమనగల్లు,విశాలభారతి:**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 2009 10నుండి 2025 26 సంవత్సరం గాను క్లబ్ పిఆర్వోగా వరుసగా 16వ సారి ఎంఏ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్లబ్బు చేపట్టే సేవా కార్యక్రమాలపై విస్తృత పరిచినందుకు ఆయన ఈ ఎన్నిక ఏకగ్రీవైంది. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ఎన్నో అవార్డులు పిఆర్వోగా ఆయన సొంతం చేసుకున్నారు . లయన్స్ క్లబ్ ద్వారా చేపట్టే ఉచిత కంటి, వైద్య, ఆరోగ్య శిబిరాలను ప్రజల్లోకి తీసుకెళ్లి లయన్స్ క్లబ్ సేవలు అందించడమే పేదలకు అందించే లక్ష్యంగా కృషి చేసినట్లు పాషా తెలిపారు. పిఆర్ఓ పాషా మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అవకాశాన్ని కల్పించిన లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి , ఎల్సి ఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పెటల్ చైర్మన్ డాక్టర్ వి దామోదర్ రెడ్డి ,మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, లైన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ వీర బొమ్మ బిక్షపతి, క్లబ్ పూర్వ అధ్యక్షులు, క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.






## సమస్యలు పరిష్కరించకుంటే పోరాటమే మా బాట

- జర్నలిస్టులకు మేలు జరిగేది టీయూడబ్ల్యూజే తోనే
- పనిచేసే ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడేషన్.
- రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
రాష్ట్రంలోనే అతి పెద్ద జర్నలిస్టుల సంఘంగా టీయూడబ్ల్యూజే నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజేఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి,వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజేఐజేయు మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన ఎల్ బీ నగర్ లో శనివారం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి విరహత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో యూనియన్ బలోపేతంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.అక్రిడేషన్ కార్డులు మరోసారి పొడిగింపు ఉండదని, జూన్ నెలలో ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.కోర్టు కేసుల వల్ల కొంత సమయం పట్టిందని కమిటీ వేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినట్లు త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడేషన్ కమిటీ లు వేయనున్నట్లు విరహత్ అలీ పేర్కొన్నారు.యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి,అధికార,ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లాలో గత పదేళ్లుగా 5 లక్షల ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి దశల వారిగా ఉద్యమిస్తాం అన్నారు.ఈ సందర్భంగా విరహత్ అలీ చేతులమీదుగా 5 లక్షల భీమా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో ఎల్ బి నగర్ లో జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాధ కిషన్,మాజీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, భాస్కర్, దుపమ్ ప్రసాద్,శశి పాల్,మధు కుమార్,షకీల్,ప్రణయ్ ముదిరాజ్, సత్యనారాయణ,నరసింహా రావు, సురేందర్,సుభాష్ రెడ్డి,శేఖర్, ఆంజనేయులు,కృష్ణ,కరుణాకర్, పాండు యాదవ్,దర్శనం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓయు టెక్నాలజీ కళాశాలలో రీసెర్చ్ ఎక్స్‌పో 2025

- ఘనంగా పోస్టర్స్ ప్రదర్శన

**విశాలభారతి, ఓయూ:**
ఉస్మానియా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో రీసెర్చ్ ఎక్స్పో -2025 ని ఘనంగా నిర్వహించారు. బి.టెక్ చివరి సంవత్సరం ప్రాజెక్టుల మల్టీడిసిప్లినరీ మూల్యాంకన మరియు పోస్టర్ ప్రదర్శన కార్యక్రమన్ని శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెమికల్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, మరియు టెక్స్టైల్ టెక్నాలజీ విభాగాల నుండి 180 మందికి పైగా విద్యార్థులు తమ పరిశోధనా పరమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ ఎక్స్పో ప్రధాన లక్ష్యం పరిశోధనా సంస్కృతిని పెంపొందించడం, శాస్త్రీయ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడం, మరియు పరిశ్రమవిశ్వవిద్యాలయ సంబంధాలను బలపరిచేలా చేయడం. విద్యార్థులు తమ ప్రాజెక్టులను శాస్త్రీయంగా రూపొందించిన పోస్టర్ల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని CSIRIICT లో చీఫ్ సైంటిస్ట్ డా. ఎస్. శ్రీధర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో ఉన్న ఆవిష్కరణ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు అద్భుతమైన అవకాశం అంటూ ప్రశంసించారు. అన్ని విభాగాల పోస్టర్లను పరిశీలించిన డా. శ్రీధర్ విద్యార్థులతో సంభాషించి వారి ప్రదర్శనలను అభినందించారు. టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వి. రమేష్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ & కెమికల్ ఇంజినీరింగ్ హెడ్ ఎస్. శ్రీను నాయిక్ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో పరిశోధనా మరియు ప్రొఫెషనల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ కన్వీనర్ డా. సాదం ఐలయ్య రీసెర్చ్ ఎక్స్పో-2025 యొక్క లక్ష్యాలను వివరించారు. విద్యార్థులు పోస్టర్లు తయారుచేసి, తమ ప్రాజెక్టుల యొక్క సారాంశం, లక్ష్యాలు, పద్ధతులు, ఫలితాలు, ముగింపులు మరియు భవిష్యత్తు ప్రణాళికలు అందించారు. పోస్టర్లను సాంకేతిక నాణ్యత, స్పష్టత మరియు ప్రదర్శన ఆధారంగా మూల్యాంకనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏ.వి. రమణ రావు, సత్యనారాయణ, శ్రీ రామ్ లతో పాటు, పలు విభాగాల అధ్యాపకులు డా. టి. జ్యోతి, డా. బి. పరమేశ్వర్లు, డా. పి. సునీత, డా. వి .భాస్కర్, డా. ఎ. కవిత, డా. కె. శ్రీనివాసులు, డా. అర్జున్, డా. ఆర్. రేణు,డా. పి. శ్రీ దుర్గ, డా. విజయలక్ష్మి, డా .ఎ.విజయ్ కాంత్,డా. అజిత్, డా. అభిలాష్, డా. ఎం.రమేష్ ,డా. ధీరజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లకు లక్ష తులసి దళార్చన



**సూర్యాపేట,విశాలభారతి:**
పునర్వసు నక్షత్రం, వైశాఖమాసం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి పుట్టినరోజులు పురస్కరించుకొని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత బజన మందిరంలో దేవాలయ అర్చకులు ధరూరీ సింగరాచార్యులు, రాఘవాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా మాస కళ్యాణం తో పాటు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లకు లక్ష తులసి దళార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులుపాల్గొని శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి అష్టోత్తర పారాయణాన్ని సామూహికంగా నిర్వహించగా మందిర అర్చకులు లక్ష తులసి అర్చన పూజలు నిర్వహించారు. అంతకు ముందు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల కు పంచామృతములతో అభిషేకం నిర్వహించి నూతన పట్టు వస్త్రములు అలంకరింప జేసీ నిర్వహించారు.జైశ్రీరామ్ అంటూ ప్రతి ఒక్కరు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారలను కీర్తిస్తూ అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్,షీలా శంకర్,కక్కిరేణి విజయ్, వరగాని వెంకటేశ్వర్లు, వాస కృష్ణ, వెంపటి అప్పారావు' చిత్తలూరి శ్రీధర్, చల్లా సత్యనారాయణ,జక్కుల గిరి,రావుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# పొనుగోడు గ్రామ ఆరోగ్య పోషణ కార్యక్రమం

**గరిడేపల్లి, విశాలభారతి:**

పొనుగోడు గ్రామం గరిడేపల్లి మండలంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశాల మేరకు శనివారం నాడు పొనుగోడు అంగన్వాడి సెంటర్ 5 వి .హెచ్. ఎస్ .ఎన్ డి. ప్రోగ్రాం నిర్వహించారు అంగడివాని సెంటర్ కి వచ్చే 0/5 సంవత్సరాల పిల్లల బరువు మరియు ఎత్తు తీసుకోవడం అదేవిధంగా 6 నెలలు నుండి 3 సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ ప్రోగ్రాం ద్వారా బాలామృతం 16 గుడ్లు ఇంటికి ఇవ్వడం జరుగుతుంది పిల్లలు తల్లులు ఆరోగ్యం మరియు యొక్క పోషణ అభివృద్ధి చేయడం మా యొక్క ప్రాముఖ్యత ఈ కార్యక్రమానికి అంగన్వాని టీచర్స్ కటకం ఉమ, విమలమ్మ, ఆయమ్మ తిరుపతమ్మ, ఏఎన్ఎంలు రజియా, రవళి, ఆశా వర్కర్లు, రమణ గోవిందమ్మ, ప్రమీల, గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.




# నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక

**తిరుమలగిరి, విశాలభారతి:**

నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రేపు అనగా అది వారం నాడు తాటిపాముల గ్రామానికి రానున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు. దాదాపు 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి 60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం మరియు 25 లక్షల సీసీ రోడ్డు,500 కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి రావడం జరుగుతున్నది. కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రారంభోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల మండల శాఖ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరవత్ జూమ్మి లాల్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, ఎండి హాఫిజ్,బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- వడగాలులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**మణుగూరు, విశాలభారతి:**

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఐ డి ఓ సి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని,ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని,మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పని చేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని,ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని,వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపీని దరించాలని, ద్వి చక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.



# ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దు

- మణుగూరు డీఎస్పీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్

**మణుగూరు, విశాలభారతి:**

ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దనీ మణుగూరు డీఎస్పీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ సూచించారు. శనివారం రోడ్డు, డ్రైన్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమంపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ లో అవగాహన సదస్సు సమావేశం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజనల్ పోలీస్ అధికారి మణుగూరు తాసిల్దార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణుగూరు పట్టణ ప్రధాన రహదారి కి ఇరువైపులా డ్రైనేజీ ఆక్రమణ చేసుకొని ఏర్పాటుచేసిన షెడ్లు వాణిజ్య ప్రకటనల బోర్డులు షాపులు నిలిపిన వాహనాలు వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున అవగాహన కల్పించాలన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
04.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## కాలిపోయిన గుడిసె వాసులకు ఆర్థిక సహాయం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావినారాయణరెడ్డి కాలనీ (పేస్3)లో భూదాన్ భూమిలో పేద ప్రజల గుడిసె వేసుకొని జీవనం కొనసాగిస్తున్నా తరుణంలో ప్రమాదవశాత్తు గుడిసెలు కాలిపోయిన బాధితులకు రావి నారాయణరెడ్డి ట్రస్ట్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేసిన ట్రస్ట్ ట్రెజరర్ ఉజ్జిని రత్నాకర్ రావు నిత్యవసర సరుకుల సహాయ నిధికి గాను 20వేల రూపాయలు అందిస్తున్న...సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి , భూ పోరాట కమిటీ నాయకులు,పెద్ద అంబర్పేట్ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరీష్ సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.







# మంచినీటి సరఫరాకు బంధం కొమ్ము రిజర్వాయర్ రెడీ

- అతి త్వరలో మంచినీటి సరఫరా ప్రారంభం
- రూ.10 కోట్ల ఖర్చుతో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము కృష్ణ బృందావన్ కాలనీలో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన నూతన రిజర్వాయర్ ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులతో కలిసి రిజర్వాయర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం వరకు అమీన్ పూర్ పరిధిలో నిత్యం మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారిని తెలిపారు. 2014 నుండి నేటి వరకు ప్రణాళికాబద్ధంగా నూతన రిజర్వాయర్లు నిర్మిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. బంధం కొమ్ములో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో 10 కోట్ల రూపాయలతో 8 కిలోమీటర్ల పైపు లైన్ సామర్థ్యంతో 30 వేల మంది జనాభాకు మంచినీటిన అందించేందుకు రిజర్వాయర్ నిర్మించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో రిజర్వాయర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, జలమండలి జిఎం సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డీజిఎం చంద్రశేఖర్, మేనేజర్ పూర్ణేశ్వరి, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, రాజు, కొల్లూరి మల్లేష్, యూసుఫ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

**త్వరలో ఉస్మాన్ నగర్ రిజర్వాయర్ ప్రారంభం**

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

శర వేగంగా విస్తరిస్తున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో మంచినీటి కొరతను తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన నిర్మించిన నూతన రిజర్వాయర్ ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 60 లక్షల లీటర్ల సామర్థ్యంతో 20 కిలోమీటర్ల పైపులైన్ తో నిర్మించిన రిజర్వాయర్లను శనివారం ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నూతన రిజర్వాయర్ ద్వారా ఉస్మాన్ నగర్ పరిధిలోని 55 కాలనీలకు మంచినీటి సరఫరా అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్బరాయుడు, డీజీఎం లు చంద్రశేఖర్, శిరీష, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కమిషనర్ సంగారెడ్డి, స్థానిక నాయకులు ఉమేష్, రవీందర్ రెడ్డి, నరసింహ, శ్యామ్ రావు, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదారి ఇసుకను తరలిస్తున్న బడా వ్యాపారి

- టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయనదే ఇసుక దందా
- కోటి 30 లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక పర్మిషన్లు ఎవరికోసం
- మణుగూరు మండల కార్యదర్శి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు



**మణుగూరు, విశాలభారతి:**

మండలంలోని సాంబాయిగూడెం, తిర్లాపురం, చిక్కుడుగుంట, రామానుంజవరం, అన్నారం, కమలాపురం, చిన్నరాయిగూడెం గ్రామాల్లో గిరిజన సొసైటీలకు కేటాయించిన ఇసుక క్వారీలను 11 సంవత్సరాల నుంచి బడా కాంట్రాక్టర్ ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ బడా కాంట్రాక్టర్ గత ప్రభుత్వంలోను ఆయనదే పైచేయి ఈ ప్రభుత్వంలో కూడా ఆయనదే పైచేయి సహజ వనరులైన ఇసుక, గ్రావెల్ మణుగూరు మండలంలో ఉన్న ప్రతిదాన్ని టోకెన్ గా తోడేసుకుంటున్న బడా వ్యాపారిపై ఒక్కటంటే ఒక చర్యలు తీసుకున్న పాపాన పోలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలో కోటి 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక పర్మిషన్లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కోట్లల్లో వ్యాపారం సాగటానికి మణుగూరు ప్రాంతం నిలయంగా మారిందని దీన్ని అధికార పార్టీలో ఒక నాయకుడు అండ ఇంత పెద్ద తప్పిదాన్నికి ఎలా పర్మిషన్లు ఇస్తారని ప్రశ్నించారు. ఇసుక తోడుకోవడానికి పర్మిషన్ ఒక్క దగ్గరైతే ఇంకొక దగ్గర తోడుతున్నారు. మనుషుల తోటి తీయాల్సింది యంత్రాలతో తీస్తూన్నారు. గోదావరి మధ్యలో పెద్ద పెద్ద జెసిబిలతో తోడుతుంటే అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని అధికారులకు ముడుపులు, కావాల్సిన వాళ్లకు కమిషన్లు, మణుగూరులో ఉన్నటువంటి సహజ వనరులను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 11 సంవత్సరాల నుంచి చేస్తున్న సొసైటీ ర్యాంపులు మరియు, పట్టా భూముల్లో తీసినటువంటి ఇసుకపై బడా కాంట్రాక్టర్ ర్యాంపులపై విచారణ చేయించి ఆదివాసీలను అడ్డం పెట్టుకొని సొసైటీలను మొత్తాన్ని గుండు గుత్తగా కొనుక్కొని ఇటు గిరిజనులను, అటు ప్రభుత్వాలను మోసం చేస్తూ కోట్లలో వ్యాపారం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లను భూతద్దంలో చూపించి ప్రజలపై విరుచుకుపడుతున్న అధికారులు ఇటువంటి బడా వ్యాపారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎన్నో పత్రికలలో వ్యాసాలు ఎన్నో టీవీలలో సహజ వనరులు దోచుకొని పోతున్నారని పదేపదే చెప్పినా ప్రభుత్వం, కోటి 30 లక్షల క్యూబిక్ మీటర్ పర్మిషన్ ఎందుకు ఇచ్చారు అన్నదే ప్రశ్న. ఇప్పటికైనా ప్రజలు ప్రజాప్రతినిధులు మేధావి వర్గాలు ఆలోచించి రానున్న ముప్పును మన ప్రాంతంలో పసిగట్టి ఈ పర్మిషన్లు తక్షణమే రద్దు చేయాలని, గిరిజన సొసైటీలకు వారి అంతట వారు స్వేచ్ఛగా ఇసుక వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.



# ఘనంగా ఐఎన్టియుసి 78వ వ్యవస్థాపక దినోత్సవం

- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి**

శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత, సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కురి నరసింహా రెడ్డి అధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో 78వ ఐఎన్టియుసి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్టియుసి మూడు కోట్ల ముప్పయి లక్షల మంది కార్మికుల సభ్యత్వం కలిగి ఉన్న దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘం అని చెప్పారు. 1947 మే 3న ఐఎన్టియుసి కార్మిక సంఘాన్ని జాతి పిత మహాత్మా గాంధీ ఆదేశాలతో సర్దార్ వల్లభాయ్ పటేల్, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, గుల్జారీ లాల్ నంద లాంటి మహనీయులు స్థాపించరని గుర్తు చేశారు. జాతీయ అధ్యక్షులుగా డా. జీ సంజీవ రెడ్డి గ 29 సంవత్సరాలుగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు విజయ్ జాన్సన్, రాజశేఖర్ రెడ్డి, కుమార్, ప్రదీప్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

**పటాన్ చెరు,విశాలభారతి**

భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలోని శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. నిర్వహించారు.

అంతకు ముందు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన జనరల్ మెడిసిన్, కంటి పరీక్ష, ఆయుర్వేద, డెంటల్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

cinema updates



## రష్మిక రిప్లైకి అర్థం అదేనా?

వెండితెరపై కొన్ని జంటలకున్న క్రేజ్ మరే జంటకూ ఉండదు. కారణం వారిద్దరి మధ్య కనిపించే కెమిస్ట్రీనే. ఆ కెమిస్ట్రీ కారణంగానే ప్రేక్షకులు హిట్ పెయిర్ మళ్లీ మళ్లీ కలిసి నటిస్తే చూడాలని ముచ్చటపడుతుంటారు. ఇప్పుడు అలాంటి ఓ క్రేజీ జోడీ కలిసి నటించే చూడాలని అభిమానులు, సినీలవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ జోడీ మరెవరో కాదు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న. వీరిద్దరు కలిసి 'గీత గోవిందం'లో తొలిసారి నటించారు. వీరి కెమిస్ట్రీ వర్కవుట్ కావడంతో సినిమా వంద కోట్ల క్లబ్‌లో చేరి రికార్డు సృష్టించింది.ఇక ఆ తరువాత కలిసి చేసిన మూవీ 'డియర్ కామ్రేడ్'. ఇది కేవలం రష్మిక కోసమే విజయ్ చేసినట్టుగా ఉంటుంది. 'గీత గోవిందం' అంత కాకపోయినా ఆడియన్స్‌ని మాత్రం విశేషంగా ఆకట్టుకుని ఈ జంటకు హిట్ పెయిర్ అనే ముద్ర వేసింది. 2019లో ఈ మూవీ విడుదలైంది. ఆ తరువాత నుంచి వీరిద్దరు కలిసి మరో సినిమాలో నటించలేదు. మళ్లీ ఇన్నేళ్లకు వీరిద్దరు కలిసి నటించబోతున్నారనే వార్తలు తాజాగా వినిపిస్తున్నాయి. తాజాగా మైత్రీ మూవీమేకర్స్ వారు పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రిప్లై ఇవ్వడంతో ఆ వార్తలు నిజమేనని క్లారిటీ వచ్చేసింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో రూపొందుతున్న 'కింగ్‌డమ్'లో నటిస్తున్న విషయం తెలిసిందే. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాని ఈ నెల 30న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. దీని తరువాత రాహుల్ సంక్రీత్యన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న పీరియాడిక్ డ్రామాలో నటించనున్నాడు. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించబోతున్నారు. ఈ భారీ మూవీ వచ్చే నెల హైదరాబాద్‌లో ప్రారంభం కాబోతోంది. ఇందులో విజయ్‌కి జోడీగా రష్మిక నటించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నిర్మాణ సంస్థ తాజాగా 'వేచి చూద్దాం' అని అర్థం వచ్చేలా ఓ పోస్ట్ పెట్టింది. దానికి రష్మికను ట్యాగ్ చేసింది. దీనికి రష్మిక రిప్లైగా 'ఓకె' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేసింది. దీంతో చాలా గ్యాప్ తరువాత రౌడీ, రష్మికల జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. రష్మిక ఇదే విషయాన్ని తాజాగా కన్ఫర్మ్ చేసిందని చెబుతున్నారు. ఇదే నిజమైతే మరో సారి క్రేజీ జోడీ స్క్రీన్‌పై సందడి చేయడం ఇక లాంఛనమే.

## విశ్వక్‌ని హోల్డ్‌లో పెట్టారా?



నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా `హిట్ 3`. భహిట్ ఫ్రాంచైజీలో భాగంగా థర్డ్ ఇనిస్టాల్‌మెంట్‌గా దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించిన ఈ మూవీ ఈ నెల 1న భారీ స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన విషయం తెలిసిందే. కేజీఎఫ్ స్టార్ శ్రీనిధిశెట్టి తొలిసారి నానికి జోడీగా నటించిన ఈ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కాసులు వర్షం కురిపిస్తోంది. ముందు నుంచే హైప్ క్రియేట్ కావడంతో ఆ స్థాయిలోనే వసూళ్లని రాబడుతూ వంద కోట్ల మార్కు వైపు పరుగులు పెడుతోంది.  డార్క్ వెబ్ సైకోల కోసం హీరో సాగించే వేట నేపథ్యంలో రూపొందిన ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో `హిట్ 2` హీరో అడవి శేష్ నటించి ఆడియన్స్‌ని సర్ప్రైజ్ చేశాడు. క్లైమాక్స్‌లో ఎంట్రీ ఇచ్చి నానికి అండగా నిలిచి ఫైట్ చేయడం ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. అంటే కాకుండా సినిమా ఎండింగ్‌లో `హిట్ 4` కేస్ అంటూ హీరో కార్తి ఎంట్రీ ఇవ్వడం, ఫోర్త్ పార్ట్‌కు హీరో తననేనని క్లారిటీ ఇవ్వడంతో `హిట్ 4`పై అప్పడే భారీగా లెక్కలు వేయడం మొదలైంది. అయితే క్లైమాక్స్‌లో అడివి శేష్‌ని రంగంలోకి దించిన దర్శకుడు శైలేష్ కొలను `హిట్` హీరో మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్‌ని ఎందుకు హోల్డ్‌లో పెట్టారనే చర్చ ప్రస్తుతం నెట్టింట జోరుగా జరుగుతోంది. అడివి శేష్‌ని దించినప్పుడు విశ్వక్‌సేన్‌ని దించకపోవడం ఏంటని విశ్వక్ ఫ్యాన్స్ ఫీలవుతున్నారట. అయితే `హిట్ 4` కోసమే విశ్వక్‌ని హోల్డ్‌లో పెట్టారని, ఒకే సినిమాలో ముగ్గురిని చూపిస్తే మజా ఉండదని, కార్తి సినిమాలో విశ్వక్ సేన్‌ని రంగంలోకి దింపే ఆలోచనలో శైలేష్ కొలను ఉన్నాడని. ఆ కారణంగానే విశ్వక్‌సేన్‌ని `హిట్ 3`లోకి తీసుకురాలేదనే వాదన వినిపిస్తోంది. మరి ఇది ఎంత వరకు నిజం అన్నది తెలియాలంటే `హిట్ 4` వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఇక హిట్ 4 కథని లారి మట్టిలో కప్పి పెట్టిన శవం నేపథ్యంలో తెరపైకి తీసుకొస్తారని, ఆ హత్యను కార్తి ఎలా ఛేదించాడు? దాని వెనకున్న ముఠా ఎవరు అనే కోణంలో `హిట్ 4` సాగే అవకాశం ఉందని ఇన్ సైడ్ టాక్.



## మరో హిస్టారికల్ ఫిల్మ్ లో విక్కీ కౌశల్

ప్రొడ్యూసర్ దినేష్ విజన్ వేవ్స్2025లో పాల్గొని ఇండియన్ కల్చర్ లో పాతకుపోయిన కథల గురించి చెప్పాల్సిన ఆవశ్యకత గురించి మాట్లాడారు. దాంతో పాటూ విక్కీ కౌశల్ చేయనున్న మహావతార్ సినిమా గురించి కూడా ఆయన మాట్లాడారు. అతను ఇప్పటివరకు నిర్మించిన సినిమాల్లో ఇదే అతి పెద్ద వెంచర్ అని దినేష్ విజన్ తెలిపారు. మహావతార్ సినిమాను విక్కీ కౌశల్ హీరోగా దినేష్ విజన్ నిర్మాణ సంస్థ మడాక్ ఫిల్మ్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోందని అతను తెలిపాడు. ఈ సినిమాలో విక్కీ కౌశల్ చిరంజీవి పరశురాముడిగా నటిస్తున్నాడు. విక్కీ ఫిల్మోగ్రఫీని బాగా పరిశీలిస్తే, ఇందులోని పాత్ర కూడా యాక్టర్ నటనను డామినేట్ చేస్తుందని అర్థమవుతోంది. విక్కీ ఎంత ఫేమ్ సాధించినా అది ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యత వల్లేనని, ఆయన సెలెక్ట్ చేసుకున్న పవర్‌ఫుల్ పాత్రల వల్లేనని, సామ్ బహదూర్ లో సామ్ మానేక్షా లేదా ఛావాలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ క్యారెక్టర్లు ఆల్రెడీ చరిత్రలో అందరికీ తెలిసిన వారు కావడంతో ఆడియన్స్ ఆ పాత్రలో ఎవరు కనిపించినా బాగానే రిసీవ్ చేసుకుంటారు. అలాంటి కథలను సెలెక్ట్ చేసుకోవడం వల్ల విక్కీ కౌశల్ యాక్టర్ గా ఆ పాత్రను పండించడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం కూడా ఉండదు. విక్కీ కౌశల్ కు బాక్సాఫీస్ వద్ద తట్టుకుని నిలబడేంత స్టామినా లేదు. అతని సక్సెస్ లలో ఎక్కువ భాగం ఛావా, ఉరి, సామ్ బహదూర్ లాంటి సినిమాలను ఎంచుకోవడం వల్లే దక్కాయి. ఇప్పుడు మహావతార్ సినిమా కూడా అలానే తెరకెక్కుతుందని నిర్మాత మాటల్ని బట్టి అర్థమవుతుంది. ఈ సినిమా హిట్ అయినా విక్కీ కౌశల్ పర్సనల్ స్టార్‌డమ్ వల్లే అయ్యే ఛాన్స్ లేదు. మహావతార్ పాత్రలోని వెయిట్ వల్లే ఈ సినిమా కూడా హిట్ గా నిలిచే అవకాశాలున్నాయి. మిగిలిన స్టార్ హీరోల్లాగా విక్కీ కౌశల్ కు మాస్ అప్పీల్ లేదనేది వాస్తవం. విక్కీ ఫేమ్ అతను సెలెక్ట్ చేసుకునే క్యారెక్టర్ పై ఆధారపడి ఉంటుంది. మహావతార్ భారీ హిట్ గా నిలిచినా, అది విక్కీ యాక్టింగ్ వల్ల కాదని, కథ వల్లే అవుతుంది కాబట్టి విక్కీ ఇదే కంటిన్యూ చేస్తే అతను కేవలం నైపుణ్యం కలిగిన పెర్ఫార్మర్ గా మారే ఛాన్సుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.